క్లుప్తంగా

ప్లాస్టిక్ రహిత పంచాయతీగా అబ్బాపూర్


స్టీలు బ్యాంకు ప్రారంభిస్తున్న ఎంపీపీ

జూలపల్లి: మండలంలోనే ప్లాస్టిక్ లేని పంచాయతీగా అబ్బాపూర్ నిలవడం అభినందనీయమని ఎంపీపీ రమాదేవి అన్నారు. శుక్రవారం అబ్బాపూర్ గ్రామపంచాయతీలో స్టీలు బ్యాంకును ప్రారంభించారు. పంచాయతీలో తాగునీరు, టీలు, ఇతర పనులకు ప్లాస్టిక్ రహితం చేయడమే లక్ష్యమని సర్పంచ్ ఈర్ల మల్లేశం తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రంగారెడ్డి, ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎంపీటీసీ దండె వెంకటేశం, వైద్యాధికారి సంపత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అర్చన గ్రామస్తులు పాల్గొన్నారు.

మున్సిపల్ దుకాణాలకు భూమిపూజ


భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

మంథని: మున్సిపల్ పరిధిలోని చాకలి ఐలమ్మ కూరగాయల మార్కెట్‌లో నూతన దుకాణాల నిర్మాణానికి శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ భూమిపూజ చేశారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించి దుకాణదారులకు లీజుకు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపూర్‌లో ఎడ్లబండ్ల పోటీలు


పోటీలు ప్రారంభిస్తున్న ఎస్సై వెంకటకృష్ణ

జూలపల్లి: పెద్దాపూర్ శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎడ్ల బండ్ల పోటీలను ఎస్సై వెంకటకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జాతరను ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. పోటీలు ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. పోటీల్లో మొదటి బహుమతి బొజ్జ శ్రీనివాస్‌కు, రెండో బహుమతి మద్దెల సంపత్‌కు,మూడో బహుమతి తంబడి ప్రవీణ్‌కు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య, నాయకులు దాడి నరేశ్, అరికొల్ల శంకర్, చొప్పరి మహేశ్,రవి తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న సర్పంచ్, మహిళలు

రామగుండం: ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకుని గోదావరిఖనిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ పొట్యాల సర్పంచ్ నీరజ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేసిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు, బీఆర్ఎస్ ప్రతినిధి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ కార్యాలయంలో..

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ టీబీజీకేఎస్ కార్యాలయంలో శుక్రవారం బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రామగుండంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు కు సహకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఆర్జీ–2 వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్, మేడి సదయ్య, శంకర్ నాయక్, రాంచందర్, గోపాల్ రావు, దశరథం గౌడ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వారసంతకు ప్రత్యేక స్థలమేది?

- రోడ్డుపైనే నిర్వహణ
- ఇబ్బందులు పడుతున్న వర్తకులు, వినియోగదారులు
- పట్టించుకోని అధికారులు, పాలకవర్గం


బసంత్‌నగర్‌లో రోడ్డుపైనే నిర్వహిస్తున్న వారసంత

పాలకుర్తి: మండలంలోని బసంత్‌నగర్‌లో ప్రతి సోమవారం నిర్వహించే వారసంతకు ప్రత్యేక స్థలం లేకపోవడంతో స్థానికులు, వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వందలాది వాహనదారులతో బిజీగా ఉండే గ్రామ ప్రధాన రహదారిని ఆనుకుని వ్యాపారాలు, దుకాణాలు ఏర్పాటు చేస్తుండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. చాలా ఏళ్లుగా బసంత్‌నగర్‌లో వారసంత నిర్వహిస్తున్నా.. దానికి పాలకులు, అధికారులు ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయకపోవడంతో స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కానరాని వసతులు..

బసంత్‌నగర్‌లో ప్రతి సోమవారంతో పాటు ప్రతినెల 7వ తేదీన వారసంత జరుగుతుంది. ఈ సంతకు గోదావరిఖని, పెద్దపల్లి, ఎన్టీపీసీ తదితర పట్టణ ప్రాంతాలతో పాటు పెద్దపల్లి, అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వ్యాపారులు వచ్చి దుకాణాలు ఏర్పాటు చేసుకుంటారు. బసంత్‌నగర్‌తో పాటు సమీపంలోని జీడీనగర్, కురుమపల్లి, బీసీకాలనీ, రజ్వీకాలనీ, స్టాఫ్‌కాలనీ, పాలకుర్తి, ఈసాలతక్కళ్లపల్లి, రాగినేడు తదితర గ్రామాల నుంచి వినియోగదారులు వచ్చి వస్తువులు కొంటారు. అయితే వారసంతను ప్రధాన రహదారిని ఆనుకుని నిర్వహిస్తుండడంతో రహదారిపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు సంతలో సరైన వసతులు లేకపోవడంతో వ్యాపారులు, వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రతి ఏటా వేలం పాట నిర్వహించి తైబజారు వసూలు చేస్తుంటారు. దుకాణం దారుల నుంచి పన్ను రూపేనా డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ వారికి కనీస వసతులు మాత్రం కల్పించడం లేదు. తాగునీరు, మూత్రశాలలు లేకపోవడంతో సంతకు వచ్చేవారు అవస్థలు పడుతున్నారు. సంతను ఆనుకుని కేశోరాం కంపెనీకి సంబంధించిన వర్కర్స్ క్లబ్ ఉంటుంది. క్లబ్ ఆవరణలో సంతను ఏర్పాటు చేస్తే వాహనదారులకు, వ్యాపారులకు ఏలాంటి ఇబ్బంది ఉండదు. ఈ నేపథ్యంలో పాలకవర్గం, అధికారులు కంపెనీ అధికారులతో చర్చించి వారసంతను క్లబ్ ఆవరణలో నిర్వహించే విధంగా తగిన చర్యలు చేపడితే బాగుంటుదనే అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు ఆ దిశగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సౌకర్యాలు కల్పిస్తాం



బసంత్‌నగర్‌లో ప్రభుత్వ స్థలం అందుబాటులో లేదు. ఉన్న స్థలాలు కేశోరాం కంపెనీ ఆధీనంలో ఉన్నాయి. దీంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. గతంలో ప్రభుత్వ పాఠశాల సమీపంలో సంత నిర్వహణకు స్థలాన్ని కేశోరాం అధికారులతో కలిసి పరిశీలించాం కానీ ఆస్థలం వివాదంలో ఉండటంతో సాధ్యపడలేదు. క్లబ్ ఆవరణలో వారసంత నిర్వహణకు కంపెనీ అనుమతిస్తే అధికారులతో చర్చించి సౌకర్యాలు కల్పిస్తాం.

– కట్టికోల వేణుగోపాలరావు, సర్పంచ్

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దాసరి

సుల్తానాబాద్: కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుల్తానాబాద్ కు చెందిన వ్యాన్ డ్రైవర్లు, ఓనర్లు పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రాష్ట ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో వ్యాన్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి ఐలయ్య, గౌరవ అధ్యక్షుడు పోలేటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వేణు, కార్యదర్శి రమేష్ యాదవ్, మహమ్మద్ రౌఫ్, యూత్ పట్టణాధ్యక్షుడు వహీద్,అయ్యగారు వాసు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రంలో శ్రీ పోతులూరి మద్విరాట్ విశ్వకర్మ ఆలయ నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. కలెక్టరేట్‌కు సమీపంలో ఈ ఆలయానికి స్థలం కేటాయించడంతో విశ్వబ్రాహ్మణుల చిరకాల కోరిక నెరవేరిందని ఎమ్మెల్యే అన్నారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. జిల్లాలోని పలు ప్రాంతాలనుంచి సంఘ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలి


మహిళలతో మాట్లాడుతున్న రామాచారి

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్‌లోని పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ భూములను గుర్తించి రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేయాలని సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.రామాచారి డిమాండ్ చేశారు. శుక్రవారం రెండో డివిజన్ ఇందిరమ్మకాలనీలో ప్రభుత్వ స్థలాలను పేదలకు కేటాయించాలని 13 రోజులుగా నిరసన చేస్తున్న శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తుల చేసుకున్న వారికి ప్రభుత్వం స్థలం కేటాయించాలన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు భూ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. భూ కబ్జాదారులు చేస్తున్న అసత్య ప్రచారం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో రమణ, దేవేంద్ర, సురేశ్, గీట్ల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలి


పొలం పరిశీలిస్తున్న విజయరమణరావు

జూలపల్లి: అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు విజయరమణరావు డిమాండ్ చేశారు. మండలంలోని చీమలపేటలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను శుక్రవారం రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం నష్ట పరిహారం , నష్టం అంచనాలపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ పంటలు దెబ్బతిని ఇన్ని రోజులైనా స్థానిక ఎమ్మెల్యే కానీ,అధికారులు గానీ, పంటలను పరిశీలించకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైన క్షేత్రస్థాయిలో పంటలు పరిశీలించి నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని సూచించారు. ఆయన వెంట రైతులు తొంటి బుచ్చయ్య, మధు, యాదగిరి సమ్మయ్య, సంపత్, మంద రమేశ్, బొట్ల వెంకటేశ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

కార్యకర్తలే బీఆర్ఎస్‌కు అండ

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

ఫెర్టిలైజర్‌సిటీ: కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీ కి కొండంత అండ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఇందిరానగర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమైక్య పాలనలో వివక్షతకు గురైన తెలంగాణ, రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమంలో ఎంతో ఎత్తుకు ఎదిగిందని, ఈ తరుణంలో బీజేపీ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని బీజేపీ మతతత్వపార్టీ అని, ఆ పార్టీ కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతుందని గుర్తు చేశారు. అలాంటి పార్టీలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు, రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలన్నారు. 'బీజేపీకో హటావో..గరీబ్ కో బచావో' అని నినదించారు. కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి, కార్పొరేటర్లు జంగంపల్లి సరోజన, మేకల సదానందం యాదవ్, నీలం పద్మా గణేష్, జెట్టి జ్యోతిరమేష్, నాయకులు పాల్గొన్నారు.

గోదావరిఖని: సింగరేణి స్థలాల్లో నివాసముంటున్న వారందరికీ స్థలాల క్రమబద్ధీకరణ చేస్తామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హామీ ఇచ్చారు. శుక్రవారం స్థానిక మార్కండేయకాలనీలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చొరవతో క్రమబద్ధీకరణ కోసం జీవో నెంబర్ 76 అమలు చేయించామన్నారు. కార్యక్రమంలో నగరమేయర్ బంగి అనిల్ కుమార్, తహసీల్దార్ జాహిద్‌పాషా, కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, కొమ్ము వేణుగోపాల్, బాదె అంజలిదేవి, నాయకులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు మంత్రుల అభినందన


సర్పంచ్ ప్రతిమను అభినందిస్తున్న మంత్రులు

రామగిరి: జాతీయ స్థాయిలో జిల్లా స్థాయి అవార్డులు అందుకున్న సర్పంచ్‌లను శుక్రవారం రాష్ట్ర మంత్రులు కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, మల్లారెడ్డి, పెద్దపెల్లి జిల్లా చైర్మన్ పుట్ట మధు అభినందించారు. హైదరాబాద్‌లోని రాజేందర్ నగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో జాతీయస్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో రామగిరి మండలంలోని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ, నాగేపల్లి సర్పంచ్ కొండవేన ఓదెలును అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పిన్నింటి కిషన్‌రెడ్డి, గద్దల శంకర్, తన్నీరు ప్రదీప్, తాండ్ర ప్రశాంత్, వేగోలపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టేందుకే పీపుల్స్‌మార్చ్


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

పెద్దపల్లిరూరల్: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతువ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే పీఎల్పీ నేత భట్టివిక్రమార్క ఆధ్వర్యంలో పీపుల్స్‌మార్చ్ సాగుతోందని మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకుడు సి. సత్యనారాయణరెడ్డి అన్నారు. పెద్దపల్లిలో శుక్రవారం మాట్లాడారు. ఏప్రిల్‌లో పెద్దపల్లి నియోజకవర్గానికి భట్టి విక్రమార్క పాదయాత్ర చేరుతుందన్నారు. పెద్దపల్లి, ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల మీదుగా ఈ యాత్ర సాగుతుందని వివరించారు. ఓదెల జెడ్పీటీసీ రాములు మాట్లాడుతూ నియోజకవర్గంలో యథేచ్ఛగా ఇసుక అక్రమదందా సాగుతోందని, ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు చేస్తున్న అక్రమాలను ప్రజలకు పాదయాత్రలో వివరిస్తూ ముందుకుసాగుతారన్నారు. బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను వర్తింప జేయాలని గంట రాములు డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎంపీపీ వేముల రామ్మూర్తి, నాయకులు రఫీ తదితరులున్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని ఎన్టీపీసీ మేడిపల్లి శివారులో 2008 లో ప్రభుత్వం పేదలకు పంచిన భూమిలో 15 ఎకరాలను కొందరు అక్రమంగా ఆక్రమించుకుని అమ్ముకునేందుకు యత్నిస్తున్నారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎరవెల్లి ముత్యంరావు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ సంగీతను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పేదలకు ఇందిరమ్మ కాలనీ నిర్మాణం కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిలో 85 ఎకరాల్లో పంపిణీ జరిగిందని వివరించారు. కబ్జాదారులు అమ్ముకోకుండా మిగతా 15 ఎకరాల్లోనూ నిరుపేదలకే ఇళ్ల స్థలాలిచ్చేలా చూడాలని కోరారు. ఆయన వెంట నాయకులు సీపెల్లి రవీందర్, శివాజీ, చందు తదితరులున్నారు.

విద్యార్థులు పరీక్షల భయం వీడాలి

కాల్వశ్రీరాంపూర్: పదో తరగతి విద్యార్థులు పరీక్షల ఫీవర్ వదిలివేయాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ అన్నారు. మండలంలోని మోడల్ స్కూల్లో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు గంగిశెట్టి మధురమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్షప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. పదవతరగతి విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లంక రాజేశ్వరి, ఎంపీటీసీ గడ్డం రాంచంద్రం, హెచ్ఎం శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సదయ్య, ఎస్ఎంసీ చైర్మన్ ఈర్ల కోమల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షలో 10 జీపీఏ సాధించాలి

రామగిరి: పదో తరగతి పరీక్షల్లో 10 జీపీఏ సాధించాలని వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి సూచించారు. శుక్రవారం మండలంలోని నాగేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందించి మాట్లాడారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు భయం లేకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. పదో తరగతి పరీక్షా ఫలితాలే మన భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని, విద్యార్థులు కష్టపడి చదివి కన్నవారి కలలను సాకారం చేయాలని కోరారు. కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గిరిధర్‌రెడ్డి, సీఆర్పీ మమత, విద్యా కమిటీ చైర్మన్ జంగిటి సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి

పెద్దపల్లిరూరల్: అంగన్‌వాడీల్లో పోషకవిలువలున్న పదార్థాలనే అందిస్తున్నామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రవుఫ్‌ఖాన్ అన్నారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పోషణ్ పక్వాడా పక్షోత్సవాల్లో పాల్గొన్నారు. గర్భిణి, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనత రాకుండా అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. సీడీపీవో కవిత, సూపర్‌వైజర్ పుష్ప, హెచ్ఎం సతీశ్ బాబు, అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, రమాదేవి, రజని పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పోషణ్ పక్వాడా నిర్వహించాలి

రామగుండం: ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా వేడుకలు తప్పనిసరిగా నిర్వహించాలని, చిన్నారులకు అందించే పోషకాల గురించి తల్లులకు వివరించాలని అంగన్‌వాడీ కేంద్రాల సెక్టార్ సూపర్‌వైజర్ అంజలి అన్నారు. అంతర్గాం మండలంలోని ముర్మూర్ ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పక్వాడా వేడుకలకు హాజరై మాట్లాడారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించే పోషకాలలో మిల్లెట్స్ వినియోగాన్ని పెంచాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకురాలు పెండ్యాల విమలమ్మ, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన

కోల్‌సిటీ: ఏప్రిల్ మాసంలో మహనీయులు బాబూ జగ్జీవన్‌రామ్, మహాత్మా జ్యోతిరావుపూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఏప్రిల్ 1–14వ తేదీ వరకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖనిలోని అంబేద్కర్ కూడలిని నగర పాలక సంస్థ కమిషనర్ సుమన్‌రావు సందర్శించి ఏర్పాట్లకు సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ ప్రతినిధులు బొంకూరి మధు, మైస రాజేశ్, వంగ శ్రీనివాస్, పోశం తదితరులున్నారు.

పరిసరాల విజ్ఞానంతోనే ముందుకు సాగాలి


ఎన్ఎస్ఎస్ ముగింపు శిబిరంలో విద్యార్థులు

ఎలిగేడు : పరిసరాల విజ్ఞానంతోనే విద్యార్థులు ముందుకు సాగాలని ఎంపీపీ స్రవంతి అన్నారు. మండల కేంద్రంలో వారం రోజులుగా శ్రీవాణి డిగ్రీ,పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై మాత్రమే దృష్టి పెట్టి ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ భూర్ల సింధూజ, కళాశాల సెక్రటరీ శ్రీవాణి , కరస్పాండెంట్ శశాంక, ప్రిన్సిపాల్స్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రావణ్, అధ్యాపకులు, గ్రామస్తులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వసతుల కల్పనకు కృషి


అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ మెరుగైన వసతులను కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని 27,35వ వార్డుల్లో సాధారణ నిధులు రూ.9.58 లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులను శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. డ్రెయినేజీవ్యవస్థ భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వీలుగా అండర్‌గ్రౌండ్ నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉనుకొండ సుజాత, దేవనంది రమాదేవి, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఏఈ సతీశ్, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

69 అంశాలకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం చైర్‌పర్సన్ మమతారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 69 అంశాలను సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారని కమిషనర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో 58 అంశాలతో పాటు 11 సప్లమెంటరీ అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం వైద్యాధికారి మహేందర్ మున్సిపల్ కౌన్సిలర్లు, ఉద్యోగులు, సిబ్బందికి సీపీఆర్ పై అవగాహన కల్పించారు. వైస్ చైర్‌పర్సన్ నాజ్మిన్‌సుల్తానా, మేనేజర్ శివప్రసాద్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

రైతులకు అన్ని రకాల సేవలు

సుల్తానాబాద్‌రూరల్: సొసైటీ రైతులకు అన్ని రకాల సేవలను అందించేందుకు కృషి చేస్తున్నట్లు కనుకుల సింగిల్ విండో చైర్మన్ కోట వీణ అన్నారు. శుక్రవారం వీణ అధ్యక్షతన సొసైటీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. దీనిపై చర్చించడంతో పాటు పలు అంశాలను డైరెక్టర్లు చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం చైర్‌పర్సన్ వీణ మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో సూపర్ మార్కెట్, ఫంక్షన్ హాల్ నిర్మాణానికి తీర్మానం చేసినట్లు వివరించారు. రైతులకు అన్ని రకాల రుణాలు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వైస్ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, డైరెక్టర్లు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ

గోదావరిఖనిటౌన్: వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వ్యాల్ల హరీశ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వివిధ డివిజన్ మహిళలకు ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం కుట్టు మిషన్లు అందజేశారు. అకార్యక్రమంలో వీహెచ్ఆర్ ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జి సిగిరి రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల మహిళలు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

దేహదానానికి అంగీకారం

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి ఓసీపీ–1 లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న వేముల రాజయ్య అనే సింగరేణి కార్మికుడి పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం తన శరీర అవయవ దానానికి ముందుకు వచ్చారు. ఈ మేరకు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి అభినందన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఓసీపీ–1 పీఓ రాధాకృష్ణ, ఎస్ఎంఎస్ ప్లాంట్ పీవో రమేశ్, ఏఈ శ్రీనివాస్, మేనేజర్ ఉదయ్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, సునీల్, మల్లయ్య పాల్గొన్నారు.

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

ఓదెల:పెద్దపల్లి ప్రజలను సుఖసంతోషాలతో ఉండాలని బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంచార్జి దాసరి ఉష అన్నారు. శుక్రవారం ఓదెల మండలం గుంపుల శ్రీరామాలయంలో ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, సంపత్ కార్తిక్, రాజు, రవితేజనాయక్ లు పాల్గొన్నారు.

మార్కండేయ స్వామి ఆలయానికి విరాళం

ధర్మారం: మండల కేంద్రంలో నిర్మించిన భక్త మార్కండేయ స్వామి ఆలయానికి ఎన్ఆర్ఐ ధ్యాగేటి ఉదయ్‌కుమార్ తన తమ్ముడి జ్ఞాపకార్థం రూ.21 వేల చెక్కును శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు ఉదయ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు శంకరయ్య, లాలయ్య, కైలాసం,శ్రీకాంత్, బార్గవ్, రాజేశం పాల్గొన్నారు.